— సుంకర భాస్కరరావు.

# ప్రేమపరీక్ష

కామినీ మిల్స్‌లో జి.యమ్.గా చేరిన యువకిషోరం మిస్టర్ కిషోర్ మిత్ర.

ఓ పార్టీలో పరిచయమయింది ఆ యువతి. కె. సక్సేనా ఆమె అందానికి పిచ్చివాడై, ఆమెకోసం వలవేసాడు.



ఇద్దరి మధ్య నాలుగైదు మీటింగ్స్ అయిన తర్వాత సంగతి ఇది...

“చూడు మిస్ సక్సేనా... నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?” అడిగాడు కిషోర్.

“యస్. ఐ డు...” అంది మిస్ సక్సేనా.

“నిజంగా నన్ను ప్రేమిస్తున్నావా?”

“ఏం... సందేహమా?” ఆమె నవ్వింది.

“..........” జవాబివ్వలేదు అతడు.

“సరే... నిన్ను ప్రేమిస్తున్నానని నేను ఎలా నిరూపించుకోవాలో చెప్పు. టెస్ట్‌కి నేనడీ...”

“అయితే... హోటల్ ప్రేమ్‌సాగర్‌లో ఈ రాత్రి నాతో...”

“ఓకే...” అంది నవ్వుతూ కె. సక్సేనా.

ఆ రాత్రి హోటల్ ప్రేమ్‌సాగర్‌లో కిషోర్, మిస్ సక్సేనా యవ్వన సుఖాన్ననుభవించేసాక.

కిషోర్ విజయగర్వంతో నవ్వాడు.

“నిన్ను నేను ప్రేమిస్తున్నానని ఇప్పటికైనా నువ్వు వొప్పుకుంటావా కిషోర్...”

“యస్ డార్లింగ్... నువ్వు నన్ను ప్రేమించక పోతే ఇంత త్యాగం చెయ్యలేవు. నీ కాబోయే శ్రీవారికి ఇవ్వాల్సిన సొత్తు నాకిలా ధారబోయలేవు. ..”

మిస్ సక్సేనా చురుగ్గా చూసింది కిషోర్ మిత్ర కళ్లల్లోకి.

“అఫ్‌కోర్స్... అఫ్‌కోర్స్... బట్... చూడు కిషోర్... నీకు చెందాల్సిన సొత్తే... నీ ఆరాటం చూసి కాస్త ముందుగా నీకు అందజేసాను...”

“సీ మిస్ సక్సేనా... ఇలా ముందే రుచి చూపించిన తర్వాత ఏ మగాడికి ఏ ఆడదాని మీదా మోజు మిగల్నే మిగల్దు... సో...”

“అయితే మన పెళ్ళి...”

“జరగటం ఇమ్‌పాజిబుల్...” అన్నాడు వొత్తి వొత్తి పలుకుతూ కిషోర్.

కానీ... కె. సక్సేనా అప్‌సెట్ కాలేదు.

కిషోర్ మిత్ర ఆ అమ్మాయి కె. సక్సేనానే పెళ్ళి చేసుకున్నాడు. కారణం ఏమిటో గ్రహించగలిగేరా?”

కె. సక్సేనా అంటే కామినీ సక్సేనా. కిషోర్ పనిచేసే కంపెనీకి ఏకైక వారసురాలు. ఒకసారి-కాదు వందసార్లయినా ఆమెనే పెళ్లిచేసుకుంటాడు కిషోర్...

